www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 18 డిసెంబర్ 2024

5



డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - రాజోలు

డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొత్తపేట డిఎస్పీ గోవిందరావు హెచ్చరించారు. డ్రగ్స్ నిర్మూలన, యాంటీ ర్యాంగింగ్ పై మంగళవారం రాజోలు మండలం తాటిపాక లోని వేద కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డిఎస్పి మాట్లాడారు. ర్యాగింగ్ పెద్ద సమస్యగా మారిందని, ర్యాగింగ్ కు పాల్పడినా, డ్రగ్స్ సప్లయి చేసినా, వాడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. డ్రగ్స్ పట్ల పేరెంట్స్ అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లల ప్రవర్తనలో తేడాలు గమనిస్తే వెంటనే వారితో మాట్లాడాలని సూచించారు. ర్యాగింగ్ కారణంగా కొంత మంది విద్యార్థులు కాలేజీలకు దూరం అవుతున్నారని అన్నారు. ర్యాగింగ్ ట్రాప్‌లో ఎవరూ పడవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజోలు సిఐ నరేష్ కుమార్, ఎస్ఐ బి.రాజేష్ కుమార్, సఖినేటిపల్లి ఎస్ఐ దుర్గా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న కేంద్రం

- జమిలికి సిపిఎం పూర్తి వ్యతిరేకం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు సుబ్బరావమ్మ
- డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మహాసభ ప్రారంభం



ప్రజాశక్తి - అమలాపురం

కేంద్రంలోని బిజెపి సర్కారు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందని, రాష్ట్రాల హక్కులను హరించేస్తుందని, మతోన్మాదాన్ని పెంచిపోషిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కె.సుబ్బరావమ్మ అన్నారు. సిపిఎం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తొలి మహాసభ అమలాపురం ప్రెస్‌క్లబ్ లోని పచ్చిమాల వసంతకుమార్ నగర్‌లో మంగళవారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా తొలుత సిపిఎం పతాకాన్ని ఆ పార్టీ సీనియర్ నాయకులు పీతల రామచంద్రరావు ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరి, పచ్చిమాల వసంతకుమార్ చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాతర ఎన్.బలరామ్, కె.కృష్ణవేణి, బివి.రాఘవులు అధ్యక్షవర్గంగా ప్రతినిధుల సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బరావమ్మ ప్రారంభోపన్యాసం చేశారు. ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ఈ విధానాలను ప్రతిఘటించాలన్నారు.

జనసేన పార్టీ అధ్యక్షుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా బిజెపి అజెండాను రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. నిత్యావసర వస్తువులు ధరలు ఆకాశాన్ని తాకే స్థాయిలో ఉన్నాయన్నారు. కేరళ తరహాలో 13 రకాలు వస్తువులను రేషన్ దుకాణాల ద్వారా పేదలకు అందించాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం అధికంగా ఉందన్నారు. ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ ఆస్తులన్నీ అదానీ, అంబానీలకు అప్పగిస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అంటూ జమిలి ఎన్నికలను కేంద్రం తెరపైకి తెచ్చిందన్నారు. దీనికి సిపిఎం పూర్తిగా వ్యతిరేకమని స్పష్టం చేశారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లులకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం ప్రజలు ఉపయోగించే వస్తువులపై జిఎస్‌టి భారాన్ని మోపుతుందన్నారు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. విభజన హామీలను పూర్తిగా తుంగలో తొక్కిందన్నారు. పోలవరం నిర్వాసితులను గాలికొదిలేసిందన్నారు. రాజధాని నిర్మాణానికి పట్టెడు మట్టితో సరిపెట్టిందని విమర్శించారు. కృష్ణా జలాల పంపిణీలో రాష్ట్రానికి ద్రోహం తలపెట్టిందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని వేధింపులకు గురిచేస్తుందని, అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు.

అనంతరం సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మూడేళ్ల నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లాలో వరదలు సంభవించిన సమయంలో పార్టీ తరపున అనేక మందిని ఆదుకున్నామని తెలిపారు. అంగన్‌వాడీలు సుదీర్ఘకాలం సమ్మె చేశారన్నారు. ప్రజా గర్జన, ప్రజా పోరు, ఇంటింటికీ సిపిఎం వంటి కార్యక్రమాలతో ప్రజా సమస్యలపై పోరాడమన్నారు. బుధవారంతో మహాసభ ముగుస్తుందన్నారు. బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు అమలాపురం గడియార స్తంభం సెంటర్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకుల ఆంధ్ర మాల్యాద్రి, జిల్లా నాయకులు జి.దుర్గాప్రసాద్, నాగవరలక్ష్మి, డాక్టర్ చల్లా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఏచూరికి నివాళులర్పిస్తూ...


ప్రారంభోపన్యాసం చేస్తున్న సుబ్బరావమ్మ


అరుణపతాకాన్ని ఆవిష్కరిస్తున్న పీతల రామచంద్రరావు

పరిశ్రమ ఆధారిత నైపుణ్య కల్పనకు కృషి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఆధారిత నైపుణ్య కల్పనకు కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈ లక్ష్యాలకు అనుగుణంగా డిసెంబర్ 22న పట్టణంలోని విఎస్ఎం ప్రాంగణంలో సుమారు 1054 చిన్న పరిశ్ర మలకు రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. మండల పరిషత్ కార్యాలయం లో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ సర్పంచులు, కార్యదర్శులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. పరిశ్రమల స్థాపనకు, బ్యాంకు లోన్లు మంజూరు చేయడానికి అనుభవజ్ఞులైన పది బందాలను ఏర్పాటు చేశామన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు తోడ్పాటు అందిస్తారన్నారు నియోజకవర్గంలో మొదట విడత లో 200 మంది చేత చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తున్నామన్నారు. 40 మందిని ఎంపిక చేశామని, 160 మందిని ఎంపిక చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఎంపిడిఒ సలాట్ రాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

సమస్యల పరిష్కారమే యుటిఎఫ్ ధ్యేయం

ప్రజాశక్తి - కొత్తపేట

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే యుటిఎఫ్ ధ్యేయమని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు(ఐవి) అన్నారు. యుటిఎఫ మండల శాఖ అధ్యక్షులు కెపిసిహెచ్. సూర్యారావు అధ్యక్షతన యుటిఎఫ్. కొత్తపేట మండల శాఖ స్వర్ణోత్సవ మహాసభ మండల విద్యా వనరుల కేంద్రం నందు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముందుగా అమర జీవులు చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకట స్వామి, వత్సవాయి సూర్యనారాయణ రాజు, దాచూరి రామిరెడ్డి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అనంతరం ఎం.ఎల్‌సి ఐవి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా బొర్రా గోపిమూర్తిని గెలిపించటంలో ఉపాధ్యాయుల, అధ్యాపకుల కషిని కొనియాడారు.


స్వర్ణోత్సవ మహాసభలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

కె.గంగవరం పిఎస్‌లో ఎస్‌పి తనిఖీలు

ప్రజాశక్తి - కె.గంగవరం

మండలంలోని కె.గంగవరం పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు మంగళవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ లోని ఫైళ్లను పరిశీలించారు. అనంతరం ఈ సంవత్సరంలో నమోదైన కేసుల వివరాలను వాటి పురోగతిని ఎస్ఐ జానీ బాషాను అడిగి తెలుసుకున్నారు. వార్షిక తనిఖీలో భాగంగా ఆయన స్టేషన్‌ను పరిశీలించారు. అదేవిధంగా ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరింత శాంతిభద్రతలకు విఘాతం లేకుండా పనిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డిఎస్‌పి డి.రామకృష్ణ, ఇన్‌ఛార్జి సిఐ దొర రాజు సిబ్బంది పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న ఎస్‌పి కృష్ణారావు

డిసి ఎన్నికల్లోనూ కూటమి హవా


ఆలమూరులో డిసి ఛైర్మన్ గా ఎన్నికైన మెర్లను అభినందిస్తున్న నేతలు


రాజోలులో శ్రీనివాస్‌ను అభినందిస్తున్న వెంకటరమణ


ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని మండలాల్లో మంగళవారం నిర్వహించిన సాగునీటి డిస్ట్రిబ్యూటరీ కమిటీల ఎన్నికల్లో కూటమి హవా కొనసాగింది. ఈ సంద ర్భంగా ఎన్నికైన వారిని పలువురు అభినందనలు తెలిపారు.

రామచంద్రపురం: మండలంలో నీటి సంఘాల డైరెక్టర్ల ఎన్నికలు పూర్తయిన సందర్భంగా డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్‌ను ఎన్నుకున్నారు. రామచంద్రపురం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో పసలపూడి గ్రామానికి చెందిన నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్‌గాఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బిక్కిన జగన్నాథరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తహశీల్దార్ ఎం.సావిత్రి ఒక ప్రకటనలో తెలిపారు. **ఆలమూరు:** మండల సాగునీటి డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్‌గా చొప్పెల్ల నీటి సంఘం అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. అనంతరం గోపాల స్వామికి ధ్రువీకరణ పత్రం వారు అందజేశారు. అలాగే డిసి ఉపాధ్యక్షులుగా వైట్ల గంగరాజు ఏకగ్రీవం కావడంతో ఆయనకు ధ్రువీకరణ పత్రం వారు అందజేశారు. పలువురు వీరికి అభినందనలు తెలిపారు. **ఐ.పోలవరం:** మండలంలో నీటి పారుదల వినియోగదారుల డిస్ట్రిబ్యూటర్ మండల కమిటీ ఛైర్మన్ ఎన్నికలు మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రశాంతగా జరిగాయి. మురమళ్ల డిసి ఎన్నికల అధికారి జె.సత్యనారాయణ ఆధ్వర్యంలో నియోజ కవర్గం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు సమక్షంలో డిస్ట్రిబ్యూటర్ మండల కమిటీ ఛైర్మన్ చిలువూరి సుబ్బరాజు, వైస్ ఛైర్మన్ చోడిశెట్టి నాగబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వీరికిఎన్నిక అధికారి సత్యనారాయణ ధ్రువీకరణ పత్రాలు అందజేసిఅభినందించారు. అనంతరం వీరిని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు సత్కరించారు. **కాట్రేనికోన:** మండల సాగునీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్‌గా కందికుప్ప నీటి సంఘం అధ్యక్షులు ఆకాశం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఐసిడిఎస్ పీడీ ఝాన్సీ రాణి తెలిపారు. ఐసిడిఎస్ పీడీ ఝాన్సీ రాణి ఎన్నికల అధికారిగా వ్యవహరించడంతో ఆమె నుంచి శ్రీనివాస్ ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ ఛైర్మన్‌గా కాట్రేనికోన నీటి సంఘం అధ్యక్షులు వాసంశెట్టి రాజేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఝాన్సీ రాణి నుండి ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. వీరిని పలువురు అభినందించారు. **రాజోలు:** రాజోలు నీటిసంఘం డిస్ట్రిబ్యూషన్ కమిటి ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన పినిశెట్టి బుజ్జి, పి.గన్నవరం నీటి సంఘం డిస్ట్రిబ్యూషన్ కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనువాస్‌కు పెద్దాపురం టిడిపి పరిశీలకులు, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ అభినందనలు తెలిపారు. **అయినవిల్లి**: అయినవిల్లి సాగునీటి వినియోగదారులు సంఘ(డి.సి) అధ్యక్షుడిగా ఎన్నికైన కాకర శ్రీనివాసరావుకు టిడిపి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ అభినందనలు తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద శ్రీనివాస్ ను ఆయన దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాకర బాబ్జి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** : ఉప్పలగుప్తం మండల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ గా చల్లపల్లి సాగునీటి సంఘం అధ్యక్షులు దంగేటి వెంకటరెడ్డి నాయుడు (చిట్టిబాబు), వైస్‌ఛైర్మన్‌గా ఎన్.కొత్తపల్లి నీటిసంఘ అధ్యక్షుడు గుత్తుల శ్రీనివాస్ (డాక్టర్ శ్రీను) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తహశీల్దార్ కార్యాలయంలో చిట్టిబాబు, శ్రీనివాస్ లకు ధ్రువీకరణ పత్రాలను ఎన్నికల అధికారి రాజోలు ఇరిగేషన్ హెడ్ వర్క్స్ ఇఇ గంగుమళ్ళ శ్రీనివాస్ అందజేశార .కార్యక్రమంలో తహశీల్దార్ వివిఎస్ దివాకర్ డ్రయిన్ల ఎఇ సునీత పాల్గొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కషి చేస్తానని డిస్ట్రిబ్యూటరి కమిటీ ఛైర్మన్ చల్లపల్లి నీటి సంఘ అధ్యక్షుడు దంగేటి వెంకటరెడ్డి నాయుడు (చిట్టిబాబు) అన్నారు. చిట్టిబాబు, శ్రీనివాస్‌లను ,సాగు నీటి సంఘాల అధ్యక్షులు నల్లా సత్యనారాయణ(సిఎం),మోటూరి రవిశంకర్ కుమార్, పోలిశెట్టి ఉమామహేశ్వరరావు లను రైతులు రైతు సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు. అల్లవరండిస్ట్రిబ్యూటరి కమిటీ వైస్ ఛైర్మన్ గా కిత్తనచెరువు సాగు నీటి సంఘ అధ్యక్షుడు బండారు వెంకటేశ్వరరావు(వెంకన్నబాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అల్లవరంలో జరిగిన డిసి ఎన్నికల్లో వెంకటేశ్వరరావును వైస్ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధ్రువీకరణ పత్రాన్ని ఎన్నికల అధికారి డి.శాంతలక్ష్మి అందజేశారు. డిసి వైస్ ఛైర్మన్ గా ఎన్నికైన వెంకటేశ్వరరావును ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు తదితరులు అభినందించారు. **కపిలేశ్వరపురం:** కూళ్ల డిసి ఛైర్మన్ గా తాతపూడి గ్రామానికి చెందిన మేకా శివ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ (డిసి) పదవు లకు ఎన్నికలు నిర్వహించారు. **కొత్తపేట:** నీటి సంఘం డిస్టిబ్యూటరీ కమిటీ ఛైర్మన్‌లుగా న్నికైన కరుటూరి నరసింహారావు, చవల జగన్నాథం,మెర్ల గోపాలస్వామిలను ఎంఎల్ఎ బండారు సత్యానందరావు వాడపాలెం మంగళవారం కార్యాలయం అభినందించారు. **రావులపాలెం:** డిస్టిబ్యూటరి కమిటీ అధ్యక్షులుగా కరుటూరి నరసింహారావు, ఉపాధ్య క్షురాలిగా మైగాపుల పుష్పావతి ఎన్నికయ్యారు. గోపాలపురం వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులుగా కొత్తపేట నియోజకవర్గ పరిధి ఆత్రేయపురం మండలంలో అంకంపాలెం నీటి సంఘం అధ్య క్షులు కరుటూరి నరసింహారావు ఎన్నికయ్యారు. రావులపాలెం మండల పరిషత్ కార్యాలయంలో రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట మండలాలకు చెందిన ఏడు సాగునీటి సంఘాలకు సంబంధించి వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికను కొత్తపేట ఆర్‌డిఒ ఎన్నికల అధికారి పి. శ్రీకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామయిఔష్ణ, జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్ తదితరులు అభినందించారు. **మండపేట:** మండపేట డిసి ఛైర్మన్ గా పడాల వెంకట సుబ్బారెడ్డి, వైస్ ఛైర్మన్‌గా పసల శ్రీనివాసరావు, రామచం ద్రపురం డిసి ఛైర్మన్‌గా నల్లమిల్లి సత్యనారాయణరెడి, వైస్ ఛైర్మన్‌గా బిక్కిన జగన్నాథరావు, కూళ్ల డిసి ఛైర్మన్‌గా మేకా శివ ప్రసాద్, వైస్‌ఛైర్మన్‌గా యెనుమోలు గోపాలకృష్ణ లుఎన్నికయ్యారు. వీరందరికీ ఎమ్మెల్యే వేగుళ్ళ భినందనలు తెలిపారు.


కాట్రేనికోనలో ఎన్నికల అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న డిసి ఛైర్మన్ ఎన్నికైన శ్రీనివాస్


ఉప్పలగుప్తంలో డిసి ఛైర్మన్, వైస్ ఛైర్మన్, నీటి సంఘాల అధ్యక్షులను సత్కరిస్తున్న రైతులు


కపిలేశ్వరపూరంలో ఎన్నికైన డిసి ఛైర్మన్, వైస్ ఛైర్మన్లను, అభినందిస్తున్న కూటమి నాయకులు



ఐ.పోలవరలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు


డిసి కమిటీ ఛైర్మన్లను అభినందిస్తున్న కొత్తపేట ఎంఎల్ఎ బండారు


అయినవిల్లిలో శ్రీనివాస్‌ను అభినందిస్తున్న భాస్కర్‌జోగేష్ తదితరులు


రావులపాలెం మండలపరిషత్ కార్యాలయంలో ఆర్‌డిఒ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కరుటూరి

కార్టూ'నిజం'



వరి సాగు, సస్యరక్షణపై శిక్షణ

ప్రజాశక్తి - అంబాజీపేట

ఇరుసుమండ లో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా మంగళ వారం వరి సాగు సస్య రక్షణపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. విత్తనాల నిల్వ 14 శాతం తేమ శాతం వచ్చేవరకు ఆరబెట్టి దాల్వాలో విత్తనముగా వాడుకోవాలని పి.గన్నవరం ఎడిఎ ఎస్‌జెవి. రామ్మోహనరావు సూచించారు. నాట్లు వేయక ముందు దమ్ములో ఎరువులు భాస్వరం, పొటాష్ వేసుకోవాలని జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ వివిఎస్.రాజశేఖర్ సూచించారు. దమ్ములో, నాటిన 30 రోజులో పొటాష్ ఎరువు రెండు దఫాలుగా వాడుకోవచ్చన్నారు. దీని ద్వారా నాటిన 30 రోజుల వరకూ తెగుళ్ళు, పురుగులు నుండి తట్టుకునే శక్తి మొక్కలకు వస్తుందన్నారు. అంబాజీపేట ఎఒ సిహెచ్‌డి. విజయకుమార్ మాట్లాడుతూ విత్తనోత్పత్తిలో భాగంగా సార్వాలో దాళ్వా రకాలు అయిన ఎంటియు-1121, 3626 రకాలు పండించి రైతులు సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కడలి సత్యనారాయణ, మామిడిశెట్టి బాలకృష్ణ, దంతులూరి వెంకట సూర్యనారాయణ రాజు, రైతులు, ఏఈఓ లు, విఎఎలు పాల్గొన్నారు.


ఇరుసుమండ లో వరిసాగు సస్యరక్షణ పై సూచనలు ఇస్తున్న ఎడిఎ

ఘనంగా షర్మిల పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మామిడికుదురు

నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో డిసిసి అధ్యక్షులు మాజీ ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పిసిసి అధ్యక్షురాలు డాక్టర్ వైయస్.షర్మిల పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు కేకు కట్ చేసి, స్వీట్లు పంచి షర్మిలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. మం డల శాఖ అధ్యక్షుడు అప్పన శ్రీరామకృష్ణ, నీతిపూడి బాల సత్యనారాయణ, బత్తుల సురేష్ బాబు, వేగి రామకృష్ణ, కొండేటి వెంకటేశ్వరరావు, స్టాలిన్ బాబు, దొమ్మేటి వినోద్ కుమార్, విత్తనాల వెంకట రమణ, జాలెం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న డిసిసి అధ్యక్షులు చిట్టి బాబు

విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

విద్యార్థిని, విద్యార్థులు అపరిచితురుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ అన్నారు. మంగళవారం ర్యాలీ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించినారు. ఈ అవగాహనా కార్యక్రమంలో సిఐ విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకూడదని అన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు మంచిగా నడుచుకోవాలని ఆయన తెలియజేశారు. మహిళకు రక్షణ కోసం సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు ఏదైనా అసౌకర్యం కలిగినట్లయితే వెంటనే పోలీసులకు తెలియ పరచాలని అన్నారు. విషయంపై వెంటనే చర్య తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

పలు గ్రామాల్లో ఉపాధి గ్రామసభలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

టేకి, నేలటూరు, కేదార్లంక, గ్రామపంచా యతీ కార్యాలయాల వద్ద మంగళవారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామ సర్పంచులు కుక్కల నాగమణి, కుక్కల వీరన్న , వీధి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభల్లో ఎస్ఆర్‌పిఇ కనకారావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డిఆర్‌పి డి.కృష్ణమూర్తి గ్రామంలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ లో సేకరించిన పనుల వివరాలను సభలో చదివి వినిపించారు. ఈ గ్రామ సభల్లో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, దాసరి శ్రీనివాస్, మేడిశెట్టి శ్రీనివాస్, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ రవి కిరణ్, జెఇ పి. రజిత్ సింగ్, టెక్నికల్ అసిస్టెంట్స్ జె.లోవరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ రమేష్, మేట్లు, ఉపాధి కూలీలు తదితరులు, పాల్గొన్నారు.


టేకి గ్రామసభలో మాట్లాడుతున్న డిఆర్‌పి కృష్ణమూర్తి

వరుస తుపానులతో రైతుల బెంబేలు

అదనపు ఖర్చులతో ఆవేదన

ప్రజాశక్తి-రాజోలు

వరుస తుపానులతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమేపీ వాయుగుండంగా బలపడుతోంది. దీంతో రాబోయే రెండు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.

చేదు ఫలితాలు

ఫెంగల్ తుపాను ప్రభావంతో నాలుగు రోజుల పాటు కురిసిన వర్షాలు ఉమ్మడి తూర్పు రైతులకు చేదు ఫలితాలు చూపాయి. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1.63 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగ్గా, 1.05 లక్షల ఎకరాల్లో మాత్రమే వరి కోతలు జరిగాయి. ఇంకా 30 వేల ఎకరాల్లో కోతలు జరగాలి. కాకినాడ జిల్లాలో 2.14 లక్షల ఎకరాల్లో సాగు జరగగా, 1.80 లక్షల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి. ఇంకా 34 వేల ఎకరాల్లో మిగిలాయి. తూర్పు గోదావరి జిల్లాలో 1,78,447 లక్షల ఎకరాలలో సాగు జరగగా, 1,52,470 ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయి. ఇంకా 32,976 ఎకరాల్లో కోతలు జరగాల్సి ఉంది. ఈ సమయంలో వాయుగుండం ఉమ్మడి తూర్పు రైతులను చావు దెబ్బతీసింది.

నూర్పిడి యంత్రాలకు డిమాండ్

మబ్బులు కమ్మిన నేపథ్యంలో నూర్పిడి యంత్రాలకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. గతంలో గంట పంట నూర్పిడికి రూ.2500 నుంచి రూ.2700 వరకు తీసుకునేవారు. ప్రస్తుతం వర్షాలకు ముందే నూర్చాలని భావిస్తుండటంతో నూర్పిడి యంత్రానికి గంటకు రూ.3వేల నుంచి రూ.3,500 వసూలు చేస్తున్నారు. పొలంలో బురద లేకుంటే 60 నుంచి 75 నిమిషాల్లో యంత్రం ద్వారా నూర్పిడి పూర్తవుతుంది. పొలాలు ఇంకా ఆరక బురదమయంగా ఉండటంతో నూర్పిడికి గంటన్నర నుంచి రెండు గంటల సమయం పడుతోంది. ధర, సమయం పెరగడంతో ఎకరా పంట నూర్పిడికి రైతులు అదనంగా రూ.1500 నుంచి రూ.2500 వరకు అదనపు భారం మోయాల్సి వస్తోంది.

సొమ్ము చేసుకుంటున్న దళారులు

యంత్రం ద్వారా నూర్పిడి చేసిన ధాన్యంలో తేమ శాతం 25 నుంచి 28 వరకు ఉంటోంది. తేమ శాతం 17లోపు ఉంటేనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేస్తారు. ఒకట్రెండు రోజులు ఆరబెట్టి నాధాన్యంలో తేమ శాతం 19 నుంచి 20 వరకు ఉంటోంది. 'గ్రేడ్ ఏ' రకం ధాన్యం 75 కేజీల బస్తా కనీస మద్దతు ధర రూ.1740, కామన్ రకం ధాన్యం ధర రూ.1725 ఉంది. వర్షాలు కురవక ముందే ధాన్యం విక్రయించాలన్న హడావుడిని వ్యాపారులు ఆసరాగా తీసుకుని వ్యాపారులు రూ. 1400నుంచి రూ.1450 మాత్రమే చెల్లిస్తున్నారు. బస్తాకు రూ.300 నుంచి రూ.340 వరకు రైతులు నష్టపోతున్నారు.



ధాన్యం పట్టుబడి చేస్తున్న రైతులు

పంట దెబ్బతిని ఏటా నష్టపోతున్నాం

ఏటా వరి పంట కోత, నూర్పిడి సమయంలో తుపాన్లు, వాయుగుండాలతో వర్షాలు కురిసి పంట దెబ్బతిని తీవ్రంగా నష్టపోతున్నాం.వాయుగుండం ప్రభావంతో రానున్న రెండు, మూడ్రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయన్న సమాచారంతో యంత్రాల ద్వారా ముందుగానే నూర్పిడి చేయిస్తున్నాం. యంత్రాలకు కొరత ఉంది. డిమాండ్ కారణంగా నూర్పిడి ఛార్జీలు ఎక్కువ చెల్లించాల్సి వస్తోంది.

-కోన సత్యనారాయణ, కౌలు రైతు , శివకోడు

వరి కోతలు వాయిదా వేసుకోవాలి : ఎఒ

ప్రజాశక్తి - మామిడికుదురు

తుఫాను హెచ్చరికల నేపథ్యంతో కోతలు వాయిదా వేసుకోవాలని మామిడి కుదురు మండల వ్యవసాయాధికారి బి.మృదుల సూచించారు. మండలంలో 2,568.98ఎకరాలు సాగు చేయగా 1,595ఎకరాలు కోత కోశారని, 973.98 ఎకరాలు కోత కోయవలసి ఉందన్నారు మంగళవారం లూటుకుర్రు తదితర ప్రాంతాల్లో పంట పొలాలను ఆమె పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు కోసిన ధాన్యం పల్లపు ప్రాంతాల్లో ఉంటే టార్పాలిన్లు కప్పుకోవాలని కోరారు కోతలు కోసిన పనలుపై తేమశాత్తం ఎక్కువగా ఉంటే కుప్ప వేచేటప్పుడు ఎకరాకు 25 కిలోల ఉప్పును చల్లుకుంటూ, కుప్పలు వేయాలని అలా వేస్తే నష్టాన్ని నివారించుకోవచ్చు అని సూచించారు పంట పొలములో పనలు వర్షానికి తడిస్తే గట్ల పైకి చేర్చాలన్నారు. ఆ పనలపై ఉప్పు ద్రావణం చల్లుకుని ఆరబెట్టుకోవాలన్నారు.



రైతులకు సూచనలు చేస్తున్న ఏవో మృదుల



జడ్‌పి హైస్కూల్లో సమ్మేటివ్-1పరీక్షలు పరిశీలిస్తున్న ఎస్ఎస్ఎ జిల్లా అధికారి

సమ్మేటివ్ పరీక్షల నిర్వహణ పరిశీలన

ప్రజాశక్తి కె.గంగవరం

పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మేటివ్-1 పరీక్షలను సమగ్ర శిక్ష అభియాన్ ముఖ్య అధికారి ఎం.సుబ్రహ్మణ్యం మంగళవారం పరిశీలించారు. కె.గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జరుగుతున్న సైన్స్ పరీక్షను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు . అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. ఇక్కడ హైస్కూల్లో పూర్తిగా ఆగిపోయిన తరగతి గదుల నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలియజేశారు. ఆయన వెంట ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీలో దీర్ఘ కాలంగా పన్నులు చెల్లించకుండా ఉన్న మొండి బకాయిల వసూళ్ల పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు కమిషనర్ పి.రవి వర్మ పేర్కొన్నారు నగర పంచాయతీకి పుర ప్రజల నుంచి నూరు శాతం పన్నులు వసూళు చేసి మెరుగైన పౌర సేవలను అందించడమే లక్ష్యంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం దీర్ఘకాలంగా పన్నులు చలించకుండా బకాయి ఉన్న ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యానికి నోటీసులు ఇవ్వడమే కాకుండా, వారి నుంచి రూ.7 లక్షల 8 వేల 857 నగదును చెక్కు రూపంలో వసూళు చేశారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో మేనేజర్ పివి.నూకరాజు, ఆర్ఐ వి.భాస్కర రావు, సచివాలయం అడ్మిన్ లు,వార్డు సెక్రెటరీ లు తదితరులు పాల్గొన్నారు.

డిపార్ట్‌మెంటల్ పరీక్షల నిర్వహణపై సమావేశం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక డిఆర్ఒ ఛాంబర్ నందు మంగళవారం ఎపి పబ్లిక్ సర్వీస్ కమిషన్ డిపార్ట్మెంటల్ పరీక్షల నిర్వహణ సన్నద్ధతపై అధికారులతో ఇన్‌ఛార్జి, జిల్లా రెవెన్యూ అధికారి కె.మాధవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు ఆరు నెలలకు ఒకసారి నిర్వ హించే డిపార్ట్మెంటల్ పరీక్షలు - 2024 సెషన్ నిర్వహణ కొరకు జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పా టు చేసిందన్నారు. ఈనెల 18, 20వ తేదీల్లో స్థానిక బివిసి ఇంజినీరింగ్ కళాశాల, కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలోని శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలను ఎంపిక చేసిందన్నారు. ఆబ్జెక్టివ్ టైప్ సెక్షన్-1 పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారని, ఆబ్జెక్టివ్ టైప్ సెక్షన్-2 పరీక్షను మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ఈనెల 18న బివిసి ఇంజినీరింగ్ కళాశాల భట్లపాలెం నందు ఉదయం పూట డిపార్ట్మెంటల్ పరీక్ష సెక్షన్ - 1 రాసేందుకు 150 మంది ఉద్యోగులు హాజరుకాను న్నారని, మధ్యాహ్నం పూట నిర్వహించే సెక్షన్- 2 పరీక్షకు 129 మంది హాజరుకాను న్నారు అదేవిధంగా శ్రీనివాస ఇంజినీరింగ్ కాలేజ్ నందు నిర్వహించే ఉదయం పూట నిర్వహించే డిపార్ట్మెంటల్ పరీక్ష సెక్షన్ -1 రాసేందుకు 133 మంది ఉన్నారని మధ్యాహ్నం పూట సెక్షన్-2 పరీక్ష నిర్వహణ ఉద్యోగ అభ్యర్థులు లేని కారణంగా నిర్వహించడం లేదన్నారు. ఈనెల 20న బివిసి ఇంజినీరింగ్ కాలేజ్ భట్లపాలెం నందు ఉదయం పూట డిపార్ట్మెంటల్ పరీక్ష సెక్షన్ -1 రాసేందుకు 175 మంది హాజరుకానున్నారని మధ్యాహ్నం పూట నిర్వ హించే సెక్షన్ 2 పరీక్షకు 175 మంది హాజరుకానున్నార న్నారు అదేవిధంగా చెయ్యేరు శ్రీనివాస ఇంజినీరింగ్ కాలేజీ నందు ఉదయం పూట సెక్షన్ -1పరీక్ష రాసేందుకు 160 మంది మధ్యాహ్నం పూట సెక్షన్ 2 పరీక్ష రాసేందుకు 160 మంది ఉద్యోగులు హాజ రు కానున్నారన్నారు..



రత్నకుమారికి వీడ్కోలు పలుకుతున్న పిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది

రత్నకుమారికి సత్కారం

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిహెచ్ఎన్‌గా కె.రత్నకుమారి విధులు నిర్వహిస్తున్నారు. ఆమె ప్రమోషన్‌పై ద్వారపూడిలో సిహెచ్ఒగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రత్న కుమారికి పిహెచ్‌సి వైద్యులు వి.గౌతమి, కెఎన్.శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించి ఘనంగా వీడ్కోలుగా పలికారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిహెచ్ఒ బి.అప్పారావు, పిహెచ్‌సి సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఇంధన పొదుపుపై పోటీలు

ప్రజాశక్తి -దేవరపల్లి

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం యర్నగూడెం గవర్నమెంట్ జడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు విద్యుత్ పొదుపుపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించామని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎ.సురేష్ కుమార్ తెలి పా రు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొ న్నా రని తెలిపారు. ముగింపు రోజున విజేతలకు బహుమతులు అందిస్తామని అన్నారు.

4వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి - తాళ్లపూడి

వేగేశ్వరపురంలో గల అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద మంగళవారం నాలుగు వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఐదు రోజులుగా జరుగుతున్న ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి - కొత్తపేట

ప్రజల వద్దకు వచ్చి భూ సమస్యలు పరిష్కరిస్తాం చేయడమే లక్ష్యమని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట మండలం ఖండ్రిగ గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఎంఎల్ఎ సత్యానందరావు, ఆర్‌డిఒ శీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ భూములు కబ్జా గాని లేదా సమస్యలు గానీ ఎదురైతే వారిని పరిష్కరిం చడం కోసమే ఈ రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కంఠంశెట్టి శ్రీనివాస్, రెడ్డి తాతాజీ, వాసంశెట్టి సత్యనారాయణ, గుబ్బల సత్తిపాండు, గూడెల వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మోసానికి పాల్పడే గల్ఫ్ ఏజెంట్లపై చర్యలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

గల్ఫ్ పేరుతో బాధితులను మోసం చేసిన ఏజెంట్లపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు హెచ్చరించారు. ఏజెంట్లు చెప్పిన మాయ మాటలు నమ్మి మోస పోయిన రాజోలు నియోజకవర్గం లోని అంతర్వేది గ్రామానికి గంటా దీప్తికి విముక్తి లభించింది. వెట్టి చాకిరీ చేయిస్తూ.. చిత్ర హింసలు పెడుతున్నారు. తిండి కూడా పెట్టట్లేదు అని రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ కు విన్నవించుకుంది. దీనితో మంత్రి స్పందించి ఆమె ను ఇండియాకు రప్పించారు. ఈ మేరకు ఆమె భర్త త్రిమూర్తులు, కుటుంబ సభ్యులతో మంగళవారం మంత్రి సుభాష్ ను కలిసి కతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అక్టోబర్‌లో బెహరాన్ దేశం కేతా శ్రీనివాస్ అనే ఏజెంట్ ద్వారా వెళ్ళిందన్నారు. అక్కడ రాజబాబు, హసీనా అనే ఏజెంట్లు ద్వారా ఒక ఇంట్లో పని కుదిరించారన్నారు. అక్కడ వెట్టి చాకిరీ చేయిస్తూ, తిండి పెట్టకుండా చిత్రహింసలకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని తమకు సెల్ఫీ వీడియో ద్వారా వివరించిందన్నారు.న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఏపీ నాన్ రెసిడెన్షియల్ తెలుగు సొసైటీ, బెహరన్ లో ఉన్న శివకుమార్ సహకారంతో సౌదీలోని ఇండియన్ ఎంబసీ అధికారులతో మాట్లాడి గంటా దీప్తిను ఆ ఇంటి నుండి విడిపించి స్వగ్రామానికి తీసుకువచ్చారన్నారు. ఏజెంట్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు



వివరాలు వెల్లడిస్తున్న మంత్రి సుభాష్

సిఆర్‌సిలో మోటివేషన్ తరగతులు

ప్రజాశక్తి -రావులపాలెం

మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల విద్యాకమిటీల ఆధ్వర్యంలో మోటివేషన్ తరగతులు నిర్వహిస్తామని రావులపాలెం బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల విద్యాకమిటీ ఛైర్మన్లు నందం వీర వెంకట సత్యనారాయణ, కోట సోమేశ్వరావు తెలిపారు. స్థానిక సిఆర్‌సిలో సిఆర్‌సి సౌజన్యంతో బుధవారం మోటివేషన్ తరగతులు ఉత్తమ వ్యక్తిత్వ వికాశ నిపుణులు ఆకెళ్ల రాఘవేంద్రచే నిర్వహిస్తారని విద్యా కమిటీ ఛైర్మన్లు తెలియజేసారు. అలాగే డిఇఒ షేక్ సలీమ్ బాషా ముఖ్యఅతిథిగా, విక్టరీ సంస్థల అధినేత గొలుగూరి వెంకటరెడ్డి, సిఆర్ సి అధ్యక్షులు తాడి నాగమోహనరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు ఆర్ నాగకుమార్ ,బి శ్రీనివాసరాజు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో గల పొడగట్లపల్లి బెజవాడ గోపాలరెడ్డి ఓరియంటల్ ఉన్నత పాఠశాల, గోపాలపురం, ఊబలంక, ఈతకోట, దేవరపల్లి, వెదిరేశ్వరం ఎస్ఎమ్‌సి ఛైర్మన్లు, ప్రధానోపాధ్యాయులకు ఆహ్వాన పత్రాలను అందజేశారు.



ఆహ్వాన పత్రాలు అందజేస్తున్న నిర్వాహకులు

సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ

ప్రజాశక్తి - యంత్రాంగం

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు, సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై మంగళవారం సర్పంచులకు, కార్యదర్శులకు, ఎంపిటిసి సభ్యులకు, సచివాలయ అధికారులకు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. **ముమ్మిడివరం:** మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలు నందు రెండురోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఎంపిపి గంగా భవాని పాల్గొని ప్రసంగించారు. తొలుత రాజ్యాంగ అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచులు, కార్యదర్శులతో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** ప్రతి ఒక్కరు స్థిరమైన అభివృద్ధి, లక్ష్యాల స్థానికీకరణపై అవగాహన ఉండాలని ఎంపిడిఒ, ఇంచార్జ్ డిఎల్‌పిఒ ఐ.రాజు అన్నారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ద్వారా లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ మీద ఆయన ఆధ్వర్యంలో మండల స్త్రీ శక్తి కార్యాలయంలో మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, ఎంఇఒలు బి.అప్పాజీ, సుబ్బరాజులతో కలసి సర్పంచులకు, ఎంపిటిసి సభ్యులకు, కార్యదర్శులకు, సచివాలయ ఉద్యోగులకు మొదటి రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంపిపి తోరాటి లక్ష్మణరావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎపిఎం ధనరాజు, ఎపిఒ అరుణ కుమారి, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ కె.సతీష్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సుస్థిరమైన అభివద్ధి లక్ష్యాలపై మంగళవారం ఎల్ఎస్‌డిజిపై మండల పరిషత్ కార్యాలయం, వెలుగు కార్యాలయంలో గ్రామ సర్పంచులకు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు . ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకటరామన్ శిక్షణా కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. **మామిడికుదురు:** మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగం గా మొదటి రోజు మండల మహిళా సమాఖ్య,, పంచాయతీరాజ్, తదితర శాఖల అధికారులు 9 అంశాలపై సర్పంచు లకు, పంచాయతీ కార్యదర్శిలు, సచివాలయ ఉద్యోగులుకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు. **అల్లవరం:** సర్పంచులు, సెక్రటరీలు, మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బందికి రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ఎంపిడిఒ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేషగిరి రావు, జడ్‌పిటిసి గౌతమి, ఎంపిడిఒ బి.కృష్ణ మోహన్ పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల ఇంజినీరింగ్ అధికారి డివి రాఘవులు, హౌసింగ్ ఏఇ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఆలమూరు ఎంపిడిఒ రాజు



ముమ్మిడివరం మండలపరిషత్ కార్యాలయంలో అంబేద్కర్, గాంధీ చిత్రపటాల వద్ద పలువురి నివాళి

నేరాలు ఘోరాలు

చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మామిడి చెట్టుకు మందు కొట్టడానికి ఎక్కిన వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుజారి పడి మృతి చెందాడు. మంగళవారం మండలంలోని కొండవరం గ్రామానికి చెందిన బుర్ర బాపన్న (35) మామిడి చెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందారని బంధువులు తెలిపారు. మతుడు పుట్టుకతోనే మూగ అని అన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. కుటుంబ యజమాని మృతితో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

పిడిఎస్ బియ్యం సీజ్

ప్రజాశక్తి - పి.గన్నవరం

పి.గన్నవరం త్రి రోడ్ సెంటర్ లో మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా బొలేరా వాహనంలో తరలిస్తున్న 3 టన్నులు 29 వందల కేజీల పిడిఎస్ బియ్యాన్ని ఎస్ఐ శివకృష్ణ స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేసి నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మామిడికుదురు నుంచి రావులపాలెం తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు.

బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఎక్సైజ్ సిబ్బంది, ఇఎస్‌టిఎఫ్, కాకినాడ ఎస్‌హెచ్ఒ సిబ్బంది నిర్వహించిన దాడుల్లో 2800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. పెద్దాపురం మండలం మరలావ గ్రామంలో నిర్వహించిన దాడుల్లో 600 లీటర్లు, కాండ్రకోట గ్రామంలో 600 లీటర్లు, కట్టమూరు గ్రామంలో 1600 లీటర్లు బెల్లపు ఊటను ధ్వంసం చేసామన్నారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ లక్ష్మీతులసి, ఇఎస్‌టిఎఫ్ సిఐ జి.వెంకటలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

కాళ్లు, చేతులు కట్టేసి చోరీ

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల మండలం దుబచర్ల గ్రామంలో స్థానిక వేపచెట్టు వీధిలోని ఓ ఇంట్లో సోమవారం రాత్రి యజమాని కాళ్లు చేతులు కట్టేసి మూడు కాసులు బంగారం, రూ.30 వేల నగదును చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు దూబచర్లలో రిటైర్డ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్. చీమకుర్తి భాస్కర వీరభద్ర వెంకటఅప్పలకృష్ణమూర్తి భార్య లక్ష్మీకుమారితో కలిసి నివశిస్తున్నాడు. కష్ణమూర్తి భార్య అనారోగ్యంతో మంచానికే పరిమితమైంది. సోమవారం రాత్రి వారు నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోనికి చొరబడి నిద్రిస్తున్న కృష్ణమూర్తిని, పనిమనిషి జుత్తిగ పెద్దింట్లను కాళ్లు చేతులు తాళ్లతో కట్టి బంధించారు. ఇంట్లో ఉన్న మూడు కాసుల బంగారం, రూ.30 వేల నగదుకు అపహరించుకుపోయారు. పోలీసులకు సమాచారం అందడంతో ఐజి అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు ఎఎస్‌పి సుబ్బరాజు సిఐలు ఎన్.శ్రీనివాస్, నాగేశ్వర నాయక్, క్రైమ్ సిఐ రాంబాబు, ఎస్ఐలు రవీంద్ర, బాలాజీ, రమేష్ ఇతర సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించిరు. నిందితుల కోసం గాలిస్తున్నట్టు తెలిపారు.

హత్య కేసులో జీవితఖైదు

ప్రజాశక్తి- కడియం

కడియం పోలీసుస్టేషన్ పరిధిలో 2021లో జరిగిన హత్య కేసులో నేరం రుజువు కావడంత నిందితునికి యావజ్జీవ ఖైదు పడిందని సిఐ ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు. పితాని సత్తిబాబు కడియం మండలం వేమగిరితోటకు చెందిన బొంతు వెంకన్నను హత్య చేసిన కేసులో నిందితునిగా ఉన్నాడు. రాజమహేంద్రవరం ఫ్యామిలీ కోర్టులో ఈ కేసుకు సంబంధించి వాదోపవాదాలు జరిగాయి. నేరం రుజువు కావడంతో జీవితఖైదు, రూ.10వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఎం.మాధురి తీర్పునిచ్చారన్నారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో 9 నెలలు జైలు శిక్షను విధించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పిపి పివివిఎస్‌బి.రాజు వాదనలు వినిపించారు. కడియం సిఐ పర్యవేక్షణలో సాక్షలను కోర్టులో ప్రవేశపెట్టారు.

సత్యభాస్కర్‌కి ఉత్తమ రైతు అవార్డు

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు మాజేటి సత్యభాస్కర్ ఉత్తమ రైతు అవార్డుకు ఎంపికయ్యారు. వ్యవసాయ, అనుబంధ రంగ విభాగాల్లో ప్రతి ఏడాది ఉత్తమ ప్రతిభ కనబరిచిన రైతులను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఏరువాక ఫౌండేషన్ ప్రతి సంవత్సరం వ్యవసాయ వార్షిక అవార్డులను ప్రకటిస్తుంది. ఇందులోభాగంగా ప్రముఖ వ్యాపారవేత్త మాజేటి సత్యభాస్కర్‌ని ఉత్తమ రైతుగా గుర్తించి వరి సాగు పంటకు సంబంధించి ఆయనకు ఉత్తమ రైతు పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు యానాంలోనూ, తాళ్ళరేవు మండలం సుంకరపాలెంలో గల వ్యవసాయ భూములలో సాగుపై మక్కువతో తాను ఎక్కువగా వ్యవసాయం, వరిలో అధికదిగుబడుల సాధనతో పాటు విత్తనోత్పత్తిలో కృషి చేస్తున్నట్లు చెప్పారు. యానాం మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా, పుదుచ్చేరి రాష్ట్ర అగ్రికల్చర్ హైలెవిల్ కమిటీ సభ్యునిగా, స్టేట్ లెవిల్ కో ఆర్డినేషన్ కమిటీ ఆన్ క్రాప్ ఇన్సూరెన్స్ (ఎస్ఎల్ సిఐ) సభ్యుడిగా పని చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో విజయవాడలో జరగబోయే అవార్డులు పంపిణీ కార్యక్రమంలో ఉత్తమ సేవా పురస్కారాన్ని ఆయన అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆయనకు యానాం పరిసర ప్రాంతాలకు చెందిన వ్యవసాయ రంగ ప్రముఖులు, రైతులు, స్థానిక నాయకులు అభినందనలు తెలిపారు.

నేడు అభా కార్డు నమోదు కార్యక్రమం

ప్రజాశక్తి - యానాం

ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డును తప్పనిసరిగా చేయించుకోవాలని వైద్యశాఖ అధికారి టి.రవిశంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్డు చేయించుకునేవారు తమ వెంట ఆధార్ కార్డుకు లింకు కలిగిన మొబైల్ ఫోన్ తీసుకురావాలని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు.